




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంచిక : 313 | పేజీలు : 8




## భారత్‌కు గుడ్‌న్యూస్.. టారిఫ్‌పై డొనాల్డ్ ట్రంప్ యూటర్న్?!

- 50శాతం టారిఫ్‌లో 25 శాతం పెనాల్టీ టారిఫ్‌ను రద్దు చేయనున్నట్లు సమాచారం
- ఆ పెనాల్టీ టారిఫ్ విషయంలో భారత్-అమెరికా మధ్య చర్చలు
- 25 శాతం పెనాల్టీ సుంకానికి భౌగోళిక రాజకీయ పరిస్థితులు కారణం

3



## ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

- సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు.. ఓటు దొంగలను రక్షిస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- పద్ధతి ప్రకారం ఎవరో లక్షలాది ఓట్లు తొలగిస్తున్నారు
- కర్ణాటక సీఐడీ కోరినా ఈసీ సమాచారం ఇవ్వలేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

## ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో

# సహకారం

- బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ... చర్చించిన అంశాలివే
- యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకారం
- యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలి
- తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించిన సీఎం రేవంత్



3

**హైదరాబాద్**

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీక రించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిష నర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హాజరయ్యారు.



## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

- సుశీలా కార్కీకి మోదీ హామీ.. ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుంది
- సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగింది
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం

3

## కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సదస్సులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో సదస్సు కో ఛైర్ రోహన్, మంత్రి శ్రీధర్‌బాబు
- డిజైన్ అనేది కేవలం అందానికి కాకుండా సామాజిక మార్పునకు ఆయుధం కావాలి
- నగరాన్ని ప్రపంచ డిజైన్ క్యాపిటల్‌గా మార్చడానికి కలిసి పనిచేద్దామని పిలుపు
- ఏదైనా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే విజయవంతం అవుతుంది




**మాదాపూర్**

కృత్రిమ మేధ (ఏఐ)లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో యూఎంవో డిజైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'యూఎక్స్ఇండియా 25' పేరిట ఏర్పాటు చేసిన మూడు రోజుల సదస్సును ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజైన్ అనేది కేవలం అందానికి కాకుండా - మిగతా2లో

# ఉక్కపోత.. కుండపోత



- జలమయమైన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్- మహావీర్ ఆస్పత్రి రహదారి
- ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడి ప్రతాపం
- సాయంత్రం 4 తర్వాత భారీ వర్షం
- హైదరాబాద్‌లో భారీ ట్రాఫిక్‌జామ్.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు

**హైదరాబాద్**

భాగ్యనగరంలో ఒకేరోజు మిశ్రమ వాతావరణం కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడు ప్రతాపం చూపగా.... ఆ తర్వాత ఒకేసారి ఆకాశం మేఘావృతమై వరుణ దేవుడు విశ్వరూపం ప్రదర్శించాడు. భారీ వర్షానికి హైదరాబాద్ అతలాకుతలమైంది. గురువారం గంటన్నర పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర జీవనం కకావికల మైంది. ఆకాశానికి చిల్లు పడినట్లు వర్షం పడింది. అత్యధికంగా పాతబస్తీ బహదూర్‌పురాలోని జూపార్క్ వద్ద 8.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ప్రధాన రహదారులు చెరువులను తలపించగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. బస్తీల్లోని నివాసాల్లో వరద నీరు వచ్చి చేరింది. - మిగతా2లో

## ఒకేసారి 404 కేసుల విచారణా?



**ఆర్టీఐ కమిషన్ తీరును తప్పుబట్టిన హైకోర్టు**

**హైదరాబాద్**

ఒకేసారి 404 కేసులు ఎలా విచారణ చేస్తారని.. ఏఏ కేసులు విచారణ చేస్తున్నారో తెలియజేయాలి కదా అని సమాచార హక్కు కమిషన్ తీరును హైకోర్టు తప్పుబట్టింది. పజా సంబంధాల అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు తగిన సమాచారం ఇవ్వకపోవడంతో శ్యామ్ అనే వ్యక్తి రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెకండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఇలా 404 కేసులు వేశారు. - మిగతా2లో



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ రియాక్షన్.. పటాకులే పేలాయంటూ సెటైర్లు
- సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు
- "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది

3

# విభేదాల మధ్యనే బంధం బలపడుతుందనే సనాతన సత్యం

**జగిత్యాల, సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** శివపార్వతుల కళ్యాణం అనేది సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైనదిగా, తాత్వికమైనదిగా భావించబడింది. పురాణాలలో ముసలిముత్తయిదువ కళ్లతో కనిపించిన వ్యత్యాసాలు వాస్తవానికి ఒక గొప్ప ఆధ్యాత్మిక సందేశాన్ని మోస్తున్నాయి. బయటికి శివుడు శ్మశానవాసి, భస్మధారి, పాములు, గజచర్మాలతో అలంకరించుకున్నవాడిలా కనిపిస్తాడు. మరోవైపు పార్వతీదేవి సుగంధభరిత లేపనాలు, వంకీలు, ఆభరణాలు ధరించిన సుందరి. ఒకరిదీ వైముఖ్యం, మరొకరిదీ వైభవం. పైకి చూస్తే విరుద్ధ లక్షణాలు కన్పించినా, వాస్తవానికి అదే విరుద్ధాల సమన్వయం సృష్టిలోని మహత్తర రహస్యం. సనాతన ధర్మం బోధించే సత్యం ఏమిటంటే దంపతుల మధ్య రూపభేదాలు, అలవాట్ల భేదాలు, అభిరుచుల వ్యత్యాసాలు సహజం. అవి కాపురానికి అంతరాయం కావు. పార్వతీదేవి శివుని అంతరంగ సౌందర్యాన్ని, ఆత్మస్వరూపాన్ని చూసింది. భర్తలోని లోకోత్తర గుణాలను తెలుసుకొని అంగీకరించింది. అదే నిజమైన గృహస్థధర్మం. భర్తలోని లోపాలను మాత్రమే కాకుండా, ఆయన గుణాలను కూడా గుర్తించే దృష్టి భార్యలో ఉండాలి. అలా గమనించినప్పుడు కుటుంబం బలంగా నిలుస్తుంది. శివపార్వతుల జీవితంలో కూడా విభేదాలు వచ్చాయి. కొన్ని సందర్భాల్లో శివుడి మాట చెల్లింది, మరికొన్ని సందర్భాల్లో పార్వతీదేవి పంతం నెగ్గింది. ఇది సంసారం అనే యజ్ఞంలో సహజమైనది. పరస్పర గౌరవం, పరస్పర అర్థం చేసుకోవడం, అవసరమైనపుడు ఒకరి కోసం మరొకరు తగ్గిపోవడం ఇవే గృహస్థాశ్రమానికి జీవం. అందుకే ప్రతి సంక్షోభం తర్వాత శివపార్వతుల బంధం మరింత బలపడింది. ప్రతి విభేదం తర్వాత మరింత ఆప్యాయత పెరిగింది. సనాతన ధర్మం భార్యాభర్తల సంబంధాన్ని ఒక దైవిక బంధంగా చూస్తుంది. ఒకడు పదమైతే మరొకటి అర్థం, ఒకడు సూర్యుడైతే మరొకటి నీడ, ఒకడు సాక్షాత్ సత్యమైతే మరొకటి శక్తి. శివశక్తుల కలయికే జగత్తును నడిపిస్తుంది. అదే తత్వాన్ని మనిషి జీవితంలో గృహస్థధర్మం ద్వారా అన్వయించుకోవాలి. భార్య పెత్తనం ఉన్న చోట్లా, భర్త పెత్తనం ఉన్న చోట్లా వాదనలు ఉండవచ్చు. కానీ ఆ వాదనలు వినాశనం చేయవు, బంధాన్ని మరింత లోతుగా చేస్తాయి. అందుకే మన సమాజంలో ఏ జంటకైనా ఆశీర్వదించేటప్పుడు "పార్వతీపరమేశ్వరుల్లా కలకాలం ఉండండి" అని దీవిస్తారు. ఈ కథ మనకు నేర్పే సందేశం ఏమిటంటే రూపం, అలవాటు, ఆచారం, అభిరుచి భిన్నంగా ఉన్నా, గౌరవం, విశ్వాసం, సహనం ఉంటే దంపతుల జీవితం దైవికంగా మారుతుంది. శివపార్వతులు ఆదిదంపతులుగా నిలిచిన సత్యం ఇదే. నేటి తరానికి సనాతన ధర్మ శాస్త్రం చెబుతున్న స్పష్టమైన పాఠమూ ఇదే. డా.గంప విజయ్ కుమార్ ప్రొఫెసర్, మోటివేటర్



## అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నిధులు జమ

లితిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జట్టులో స్థానం దక్కించుకున్న చిన్నారి రైడర్ సిద్ధార్థ్ దత్తకు భారత స్వర్ణ పతకం




**అక్షర రేఖ ప్రతినిది హయత్ నగర్** హైదరాబాద్‌కు చెందిన చిన్న వయస్కుడైన గుర్రపు స్వారీదారుడు సిద్ధార్థ్ దత్త 'ఎఫ్.ఇ.ఐ జంపింగ్ చిల్డ్రన్స్ క్లాసిక్ బ్రోన్జ్ టూర్' పోటీల్లో అఖిల భారత స్థాయిలో స్వర్ణ పతకం సాధించాడు. ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ నాలుగో తరగతి చదువుతున్న సిద్ధార్థ్, సెప్టెంబర్ 10 నుండి 14 వరకు బెంగళూరులోని ఎంబసీ ఇంటర్నేషనల్ రైడింగ్ స్కూల్‌లో జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో జీరో ఫాల్ట్‌తో నాలుగు రౌండ్లు పూర్తి చేసి ప్రథమ నిర్వహించిన ఇండియన్ టీమ్ సెలక్షన్ ట్రయల్స్‌లో రెండో స్థానం సాధించి, జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. రాబోయే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. జైపూర్‌లోని సాగర్ ఎక్వెస్ట్రియన్ అకాడమీ తరపున తన సహచర గుర్రం అర్స్టైడ్ ఫ్రాంక్ హైట్తో కలిసి పోటీపడుతూ ప్రతిభను చాటుకున్నాడు. గుర్రపు స్వారీపై చిన్ననాటి నుంచే ఆసక్తి కలిగిన సిద్ధార్థ్, అంతకుముందు జైపూర్‌లో జరిగిన 'సప్త శక్తి హార్స్ షో'లో కూడా మెరిశాడు. ఆ పోటీల్లో జట్టు విభాగంలో ఒక స్వర్ణం, ఒక రజతం, వ్యక్తిగత విభాగంలో ఒక కాంస్యం, ఒక రజతం సాధించాడు. డిసెంబర్ 2025లో జరగనున్న జూనియర్ నేషనల్ ఎక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్ (జె.ఎన్.ఇ.సి) షో జంపింగ్ విభాగానికి ఇప్పటికే అర్హత సాధించాడు. దేశంలోని ప్రతిభావంతులైన యువ స్వారీదారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజయంతో సిద్ధార్థ్ దత్త పేరు నిలిచిపోగా, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు.

## ప్రైవేటు వాహనాలు వద్దు ఆర్టీసీ ముద్దు

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం



**అక్షరవిజేత,కోరుట్ల ప్రతినిధి: జగిత్యాల జిల్లా సెప్టెంబర్18 అక్షర రేఖ న్యూస్** కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేయాలని ఆర్టీసీ ప్రయాణం సురక్షితం సుఖవంతంగా ఉంటుందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటన లో తెలిపినారు.. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి రెండు రాజధాని ఏసీ బస్సులు ఉండేవని ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ నడుస్తున్నాయన్నారు. కోరుట్ల నుండి కనిగిరి - పామూరు కనిగిరి - వింజమూరు కూడా రెండు బస్సులతో మొదలై ప్రయాణికుల మంచి ఆదరణతో నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తున్నాయన్నారు. కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో ఈరోజు లేదా రేపు కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు మరియు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్లకి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుందని... వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్ లు వస్తున్నాయి. అలాగే కనిగిరి - పామూరు ఆంధ్ర సర్వీస్ లకు కూడా చాలా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నాయన్నారు. ఈ మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ ట్రావెల్స్ లలో వెళ్ళిపోతున్నారు. కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య, కనిగిరి-పామూరు- వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయింది... కావున బస్సులు కూడా తగ్గిపోయే అవకాశం ఉందని ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేసి సురక్షి తమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొందాలని... ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులును పెంచే అవకాశం ఉంది... కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా... ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో ప్రేమతో ఆదరించి ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేసి సురక్షితంగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరాలని ప్రజలందరికీ మరొక్కసారి తెలపడం జరుగుతుంది.

## ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**జగిత్యాల, సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.స్వస్తి నారి స్వస్తి పరివార్ అభియాన్ మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్ , వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో విద్యార్థులకు మెమరీ పవర్ ఔషధం పంపిణీ



**జగిత్యాల ప్రతినిధి మానేరు సురేష్,సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టంములో చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో 2025 సెప్టెంబర్18 గురువారం రోజున పుష్యమి నక్షత్రం సందర్భంలో ఉదయం 9.00 నుండి విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందించే మెమరీ పవర్ ఔషధంను ఉచితంగా వితరణ చేశారు ఈ ఔషధాన్ని దాదాపు 30 మంది పిల్లలు స్వీకరించారు అలాగే పుష్యమి నక్షత్రం సందర్భం గా గోమాత పూజ కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమములలో విద్యార్థులు, ఆలయ కమిటీ సభ్యులు, ఫౌండర్,చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వొడ్నాల శ్రీనివాస్, శ్రీధర్, సరోజన, లత, సునీత, శ్రీలత, సరిత, ప్రసన్న, వాణి, చంద్రశేఖర్, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి నివాసులు శ్రీ.దామల్ల.జానకిరాములు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం క్లస్టర్ 1 జి.పి.ఓ.గా భాధ్యతలు తీసుకున్న



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** సంధర్భంగా వారికి తెలంగాణఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు ధన్యవాదాలు తెలియజేశారు జానకి రాములుగారు2006లో ఉద్యోగంలో చేరి తిరుమలాయపాలెం మండలం హైదర్ శాయిపేట, జల్లెపల్లి, పాతర్లపాడు వి.ఆర్.ఓ.గా పనిచేసి, పెనుబల్లి మండలం చింతగూడ వి.ఆర్.ఓ గా, వైరా,బోనకల్, మండ లాల్లో పని చేశారు. నేడు రాజేశ్వరపురం క్లస్టర్ 1 అధికారిగా విధుల్లో చేరిన శుభ సమయాన దామల్ల.జానకి రాములు కి మాల మహానాడు అభినందనలు తెల్పుతూ సర్వీసులో ఉన్నత పదవులు పొందాలని, ప్రజల మన్ననలు పొందాలని కోరుకుంటున్న మాల మహానాడు. దా మల్ల జానకి రాములు మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల ?? రామారావు కంగ్రాచులేషన్స్

## భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి వల్ల అనేక హక్కులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** ప్రభుత్వం విధివిధానాలు న్యాయస్థానాలు వ్యవస్థలు అధికారులు చట్టసభలు ని నిర్వాహణ ఓటు హక్కు వినియోగం నిత్యం ప్రజలు తమకు తెలియకుండానే భవిష్యత్తును అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులు బాధ ల హక్కు ఉల్లం ఘ లో జరిగినప్పుడు తీసుకున్న చట్టం సహాయాలు మొదలైన అనేక విషయాలు మొదటిసారి మేము తెలుసుకున్నామని నిత్య జీవితంలో భారత రాజ్యాంగం ప్రతి మనిషికి భరోసాగా నిలుస్తుందని అర్థమైనది రాజ్యాంగం చూడని మేము ఈరోజు చూసి గర్వపడుతున్నాం హక్కులు అంటే ఏమిటి ఈరోజు తెలుసుకున్నాము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ద్వారా జీవితకాలం రాజ్యాంగ గ్రంథంకళ్ళ ముందు సంతోషం వ్యక్తం చేయడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కు అది ఎవడి సుత్తి కాదు అని అంబేద్కర్ మనకిచ్చిన ధైర్యంజై భీమ్ మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ వాదికొప్పుల రామారావు జై భీమ్ జై అంబేద్కర్ రాజ్యాంగం మన హక్కు

## ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆఫీస్ నందు ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2006 వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం లో మన్మోహన్ సింగ్ ముందు చూపుతో ప్రవేశపెట్టారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పనులు లేని రోజుల్లో పేదలని ఆదుకునే విధంగా ఈ యొక్క పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చింది ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఒక రోజుకి అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన వారికి 307 రూపాయలు వర్తిస్తాయి. 15 రోజుల్లో మీ యొక్క ఖాతాలో డబ్బులు జమవుతాయి. పనిచేసే ప్రదేశాల్లో త్రాగునీరు, సేద తీరేందుకు టెంట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 12 లక్షల రూపాయలతో 701 టీములకు గాను 3503 మంది ఈ పథకం ద్వారా ఈ ఒక్క పనిముట్లను అందుకుంటున్నారని తెలియజేశారు. ఇందిరమ్మ పథకం అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. మంజూరైనటువంటి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులను పూర్తి చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడకూడదు అని తెలిపిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఉదయశ్రీ , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, చైర్మన్ మధుసూదన్ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అసలైన వారసులు కమ్యూనిస్టులే





**అక్షర రేఖ న్యూస్ యాచారం సెప్టెంబర్ 18. 9 .2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో చింతపట్ల. మరియు నల్లవెల్లి గ్రామాల్లో వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పోలంపల్లి జంగయ్య గారు హాజరైతు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని ఈ పోరాటాన్ని మతోన్మాద బిజెపి. ఆర్ఎస్ఎస్ లు వక్రీకరిస్తూ ఇందు. ముస్లిం వివదంగా ప్రచారం చేయటం సరైనది కాదని హెచ్చరించారు వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం అనేక విజయాలు సాధించారని కానీ నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ లు పోరాట వాస్తవాలను వక్రీకరిస్తున్నాయి అలా చేస్తే తిరుగుబాటు తప్పదని సిపిఎం పార్టీగా హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన అనేక విజయాలు సాధించింది 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించింది పది లక్షల ఎకరాల భూమి పంచారు. చేశారు వడ్డీ అప్పులు రద్దు చేశారు ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు నేడు ఎంతో కొంత మెరుగైన జీవితం గడుపుతున్నారంటే ఆనాటి ఆ పోరాటమే కారణం అన్నారు. జమీందారులకు జాగీర్దారులు నిజాం దేశముకులు పటేల్ వాటి వారిలా ఊరికించారు పేద ప్రజలు ఎర్రజెండా భుజాన్ని ఎత్తుకొని భూస్వాముల దౌర్జన్యాలను ఎండగట్టారు అది కమ్యూనిస్టులకు సాధ్యమైంది ఎర్ర జెండాకి అని మరిచిపోకూడదు ఎవరైనా తెలిపారు. ప్రస్తుతం వీరంతా లేకున్నా చిన్న స్థాయి జమీందారులు మాత్రం ఉన్నారని తెలంగాణ ప్రాంతం అభివృద్ధి వెనక నాలుగువేల మంది సాయుధ పోరాట అమరవీరుల రక్తం చిందించారు అందులో తడిసిన త్యాగాలు ఆ గుర్తులు ఎప్పటికీ మరపురానివి ఎర్రజెండా వెలుగులో చూసుకుందాం గుండెల్లో గూడు కట్టుకుందాం కమ్యూనిస్టుల చరిత్ర అది అని అన్నారు. నాటి నిజాం నేటి ఆర్ఎస్ఎస్ బిజెపి విధానాలను ఒక్కటేనని వివరించారు అప్పట్లో కమ్యూనిస్టులు పల్లె పల్లెనా రాత్రి బండ్లు పెట్టి ప్రజలకు రాయచదవ నేర్పారు చైతన్యం తీసుకొచ్చారు జనంలో అది కమ్యూనిస్టులే కదా కొనియాడారు ఆర్ఎస్ఎస్ బిజెపి ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ హిందూ ముస్లింల వివాదంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటం పై తప్పుడు వక్రీకరణలు చేస్తే ప్రజలు తిరుగుబాటు తప్పదని ఘాటుగా మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ బిజెపికి తెలంగాణ పోరాటానికి ఎలాంటి సంబంధం లేదు అసలు సీసలైన వారసులో కమ్యూనిస్టులే అని గుర్తు పెట్టుకోవాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు చందు నాయక్ మండల కమిటీ సభ్యులు పీరాటి వెంకటయ్య ఆచార్య పద్మ విడుదల జంగయ్య శాఖ కార్యదర్శి సిఎస్ సత్యం కే గిరికాంత్ ఎం అయిలయ్య పార్టీ సభ్యులు రమేష్ జంగయ్య గణేష్ కె రమేష్ యాదగిరి సత్తయ్య శ్రీశైలం చంద్రయ్య వెంకటేష్ జంగయ్య అబ్బాస్ మహేష్ కిరణ్ నరసింహ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు, జిల్లా గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ కలిశారు. గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్ప గుచ్చం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గోపి గౌడ్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మక్కాన్ సింగ్ సేవా సమితి" అందరికి ఆపన్న "హస్తం"!!

చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

కష్టసుఖాల్లో తోడుండే విధంగా కార్యక్రమాలు

ప్రజా ఆరోగ్యం కోసమే ఉచిత మెడికల్ క్యాంపులు

మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్






**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ )** "మక్కాన్ సింగ్ సేవా సమితి" అందరికి ఆపన్న "హస్తం" అందిస్తుంది అని ఆ సేవా సంస్థ అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆ సంస్థ పేరు పైన గురువారం బసంత నగర్ వర్కర్స్ క్లబ్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మెడి కవర్, మమత హాస్పిటల్ సౌజన్యంతో క్యాంపు ఏర్పాటు చేసినట్లు మనాలి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...... ఇబ్బందులలో ఉన్న నియోజకవర్గ ప్రజలందరికీ చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే సేవా సమితి ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కష్టసుఖాల్లో తోడుండే విధంగా నిత్యం మందులాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంపులో వివిధ రకాల టెస్టులు, ఉచితంగా మందులు అందించామని అన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన అందించడం కోసం అహర్నిశలు పాటు పడుతున్నాడని ఆనందభాష్పాల కన్నీటి పర్యంతం అయ్యారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటుకై తమ వంతుగా డాక్టర్లు క్యాసా శ్రీనివాస్, అనిల్ కుమార్, మోహన్ రావు, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ వాణి, నర్సులు, మెడికల్ స్టాఫ్ సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుమారు ఒక వెయ్యి మందికి పైగా ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు వినియోగించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మనాలి ఠాకూర్.

## డబల్ బెడ్రూం ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో...హౌసింగ్ పీడీ పవన్ కుమార్





ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

**అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి కోటగిరి** కోటగిరి మండల కేంద్రానికి బుధవారం సాయంత్రం జిల్లా హౌసింగ్ పీడీ ఆకస్మికంగా విచ్చేసి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డితో కలిసి గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూముల లబ్ధిదారుల ఎంపిక విధి విధానాలను, ఇప్పటికే నివసిస్తున్న వారి పూర్తి వివరాలతో కూడిన 10 ఫార్మేట్ కాలంలో లిస్ట్ ప్రిపరేషన్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎత్తోండ కొత్త విధానంలో చేపట్టిన షేర్ వాల్ టెక్నాలజీ ద్వారా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించాలి.

- జార్జిరెడ్డి పి.డి.ఎస్ యూ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి.




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** మహిళలు ఉన్నత శిఖరాలకు చేరాలంటే వారికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యని అందించాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి అన్నారు. గురువారం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా గర్ల్స్ కమిటీ నిర్మాణ సదస్సులో ముక్య అతిథిగా ఆమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.స్వాతి మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పాలనాపరమైన అంశాలలో ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మహిళా సాధికారత నేడు హోర్డింగ్ లో అడ్వర్టైంట్ మాదిరిగా మారిపోతున్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు చిత్తశుద్ధితో మహిళా సాధికారికత కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా ఉచిత ప్రయాణం పథకం పాలకులకు ఓట్లు రాబట్టే పథకం కాకూడదని, ఆ పథకం అమలు వలన ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ విద్యా సంస్థలలో విద్యార్థినీల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక విద్యా వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. డిగ్రీ, పీజీ, పి.ఎచ్.డి విద్యార్థినీలకు ఫెలోషిప్ పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ఈ వర్సిటీలో మహిళా రీసెర్చ్ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జార్జిరెడ్డి పి.డి.యస్.యు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని మహిళా వసతి గృహాలలో, కళాశాలలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం కోసం, విద్యా వసతులు మెరుగుపరచడం కోసం జిల్లా అధికార యంత్రాంగం, మరియు జిల్లా మంత్రులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ అవిరామంగా పోరాడుతున్నది తెలిపారు. ఇండియన్ లెజెండరీ లీడర్, విద్యార్థుల ప్రియతమ నేత , ఉస్మానియా యూనివర్సిటీ అరుణ తార జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమబాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా నేతలు రాము ,పైండ్ల శ్యామల, మన్విత, నర్మద,రాణి, కృష్ణ వేణి, అర్షిత, వైశాలి, తేజస్విని, తేజ, తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో జార్జిరెడ్డి ఖమ్మం జిల్లా కమిటీ.

## ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే పరమావధి!!

ప్రజల శ్రేయస్సుకై ఉచితంగా మెడికల్ క్యాంపులు

ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా ప్రజా పాలన

రామగుండం నియోజకవర్గంకు పునర్వైభవం తెస్తాం

రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్





**అక్షర రేఖ, గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే పరమావధి అని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గం పరిధిలోని బసంత్ నగర్ గ్రామంలో మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై తన స్వహస్తాలతో గ్రీన్ రిబ్బన్ కటింగ్ చేసి క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... ప్రజల శ్రేయస్సుకై నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, ప్రాంతాలలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. తనని నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం వారి నమ్మకం నిలబెట్టడం కోసం రామగుండంకు పునర్వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా ప్రజా పాలన సాగించడం తన బాధ్యత అని తెలిపారు.

## విద్యార్థులకు ఎనిమియా పరీక్షలు




**జగిత్యాల రూరల్, సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** ఇండియన్ మెడికల్అసోసియేషన్ జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల్ రూరల్ మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ విద్యార్థినులకు ఉచితంగా ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మెడిసిన్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కోశాధికారి డాక్టర్ సుధీర్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శ్రీలత డాక్టర్ సుమన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల, సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.స్వస్తి నారి స్వస్తి పరివార్ అభియాన్ మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్ , వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో ప్రొడక్షన్ ట్రైనిగా ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 20న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో పాస్ ఔట్ అయిన ఇంటర్ ఎంపీసీ/ బైపీసీ, ఎం.ఎల్.టి., బ్రిడ్జి కోర్సు/ ఫార్మా టెక్ అర్హత గల 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 15 వేలు ఉంటుందని అన్నారు. అంతేకాకుండా డిగ్రీ బి.ఎస్సీ చదువు కోవడానికి ఆర్థిక సహాయం, వసతి సౌకర్యం ఎం.ఎస్.ఎన్. లేబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9154679103 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## తల్లి ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

మహిళలకు ఆరోగ్యం పై పూర్తి అవగాహన ఉండాలి

స్వస్తినారి శశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో ఎం ఎల్ హెచ్ పి అన్వేష్




**నరసింహుల పేట ప్రతినిధి అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో గురువారం ఆరోగ్య ఉపకేంద్రము ( పల్లె దావకాన ) నందు స్వస్తి నారి శశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్వేష్ మాట్లాడుతూ మహిళలకు వారి ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన ఉండాలని కోరారు ఒక కుటుంబం బాగుండాలంటే ఆ కుటుంబానికి తల్లి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ముఖ్యంగా స్త్రీలకు నేటి కాలంలో వివిధ రకాల అనారోగ్య పరిస్థితులు వస్తున్నాయి అందుకు మనం తీసుకునే ఆహారం కావచ్చు మన పరిసరాల పరిశుభ్రత కావచ్చు ఇతర అనేక సమస్యలు కారణమవుతున్నాయి ముఖ్యంగా స్త్రీలకు థైరాయిడ్, గర్భసంచి, పిసిఒడి, వయస్సు రీత్యా శరీరంలో కాలుష్యం పరిమాణం తగ్గడం ఇతర అనేక కారణాల వలన వారి యొక్క ఆరోగ్యం దెబ్బతింటుంది అలాంటి సమస్యలు రాకుండా ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి అన్వేష్ హెల్త్ సూపర్వైజర్ సుజాత కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏఎన్ఎం ప్రసన్న కుమారి, కృష్ణవేణి ఆశలు జ్యోతి, వెంకటలక్ష్మి, సరస్వతి మల్లమ్మ ప్రమీల విజయ సుగుణ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఈపీ ఆపరేటర్లకు బంపర్ శుభవార్త

**రెండు, మూడు ఏళ్లు పూర్తి చేసిన వారికి లక్కీ ఛాన్స్ - 150 మందికి పదోన్నతులు ఖాయం**

**సీఎండీ బలరామ్ నాయక్ కీలక ఆదేశాలు**

**అక్షర రేఖ, గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి కోల్ కంపెనీలో పనిచేస్తున్న ఈపీ ఎక్స్ కవేషన్ ఆపరేటర్లకు పదోన్నతుల పండుగ రానుంది. కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్ నాయక్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిర్ణయం ప్రకారం, ఎక్స్‌కవేషన్ కేటగిరీ-డిలో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లు కేటగిరీ-సికి పదోన్నతి పొందుతారు. అదే విధంగా, కేటగిరీ-సిలో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన వారు కేటగిరీ-బికి పదోన్నతి పొందనున్నారు. ఈ ప్రమోషన్లు ఖాళీలతో సంబంధం లేకుండా, ఒక్కసారిగా అమలు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఆపరేటర్లు తమకు సంబంధించిన ప్రమోషన్ అర్హత పరీక్ష తప్పనిసరి ప్రాక్టికల్ పరీక్షలు మరియు అసెస్‌మెంట్ నివేదికల్లో అర్హత సాధించాలి. ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి సమావేశం, 50వ డైరెక్టర్ (పా) స్థాయి సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. దీని పై చర్చించిన యాజమాన్యం సానుకూలంగా స్పందించి అధ్యయన కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ నివేదికను పరిశీలించిన అనంతరం సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు లభించనున్నాయి. గతంలో ఖాళీలు ఉన్నప్పుడే పదోన్నతులు కల్పించగా, ఈసారి మాత్రం



ఖాళీలతో సంబంధం లేకుండా ఒక్కసారిగా ప్రమోషన్లు ఇవ్వడం విశేషం.

## జర్నలిస్ట్ "సంతోష్ రాజ్" పుట్టినరోజున సమాజ కార్యం!!

**ప్రత్యేక పూజలు, అన్నదానం, మొక్కలు నాటిన మిత్రులు**

**మీడియా ఫైర్ బ్రాండ్ "గడ్డం" కలం సేవలు విశిష్టం**

**డీజేఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల**







**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ )** మీడియా ఫైర్ బ్రాండ్ "గడ్డం" కలం సేవలు విశిష్టం అని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల అన్నారు. ఈ మేరకు గురువారం జర్నలిస్ట్ గడ్డం సంతోష్ రాజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా తన మిత్ర బృందం వివిధ సమాజ కార్యక్రమాలను చేపట్టారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. కోదండ రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ..... సమాజంలో జరుగుతున్న మంచి చెడును ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల సమస్యలను సంబంధిత అధికార యంత్రాంగానికి చేరవేస్తూ, మోసపూరిత అంశాలలో ప్రజలను చైతన్య పరుస్తూ తన ధైన శైలిలో వార్తా కథనాలు అందిస్తున్న వార్తాప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాపర్ సంతోష్ రాజ్ కలం సేవలు అమోఘమని ప్రశంసించారు. ఈ వేడుకలలో పాత్రికేయులు పూసాల రవికుమార్, తుడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మన విందు హెూటల్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న: గంగం, బనుక**



**జనగామ (అక్షర రేఖ) సెప్టెంబర్:18** జిల్లా కేంద్రం సూర్యాపేట రోడ్, కలెక్టర్ ఆఫీస్ సమీపంలో మన విందు హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు జనగామ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి పాల్గొని హెూటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ "జనగామ అభివృద్ధి చెందుతున్న పట్టణం. ఇక్కడ కొత్త హెూటల్ ప్రారంభం కావడం ఆనందకరం. ప్రజలకు రుచికరమైన భోజనం, శుభ్రమైన వాతావరణం, మంచి సౌకర్యాలు అందించే కేంద్రంగా ఈ హెూటల్ నిలవాలని కోరుకుంటున్నాను. యజమానులు విజయవంతంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ ఛైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబీసీ సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచరపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్, నర్మేట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మినారాయణ, జనగామ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గొలుసుల దుర్గేష్, నర్మేట మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, నర్మేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నరేష్ గౌడ్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారబోయిన ప్రకాష్, అలీంపూర్ ఎంపీటీసీ మంచత్, మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, జడల రమేష్ గౌడ్, కొంపెల్లి అంబేద్కర్, కాసు చంద్రయ్య, గొల్లపల్లి నిఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో దుద్దిళ్ల కుటుంబం స్థానం సుస్థిరం


**శ్రీపాద రావు గారి ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరు**

**ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**అక్షర రేఖ మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ )** దుద్దిళ్ల కుటుంబం ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించిందని, వారి ప్రతిష్టను ఎవరూ దెబ్బతీయలేరని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. సెంటినరీ కాలనీ ఐఎన్టియుసి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడి సాధించిన నాయకుడిగా దుద్దిళ్ల శ్రీపాద రావు గారు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఇటువంటి నేతపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన అసహనానికి, సీబీఐ రాకపై భయానికి నిదర్శనమని అభివర్ణించారు. ప్రజలలో అశాంతి రేపేలా ప్రేరేపిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ప్రజల కోసం జీవితాంతం కృషి చేసిన, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన, వందలాది కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన నాయకుడిని తక్కువ చేసి మాట్లాడటం అసహనీయమని ఆయన విమర్శించారు. రాజకీయ వాదనల్లో ఓడిపోయినవారు, ప్రజాదరణ లేని వారు మాత్రమే ఇలాంటి అసభ్య పదజాలానికి దిగజారతారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబు ప్రజల పక్షాన నిలబడి చేసే కృషి, అలాగే దుద్దిళ్ల శ్రీపాద రావు గారి ప్రతిష్టను ఎవరూ కించపరచలేరని స్పష్టం చేశారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజా తీర్పు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు సరైన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా పీవీ గౌడ్ మాట్లాడుతూ, "ఒకసారి గెలిపించిన తర్వాత హత్యా రాజకీయాలు, కులాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేసిన మీ బుద్ధి తెలిసాక ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. ఆ విషయం మరచిపోవద్దు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజకుమార్, బిక్షనాయక్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాస్ రావు, సత్రం సమ్మయ్య, సాయికృష్ణ, అడ్వైసర్ జక్కుల దామోదర్ రావు, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కె.ఎన్. చారి, నాయకులు గిరవేన కొమురయ్య, బుద్దే సదానందం, సుమన్, రమేష్ బాబు, లింగ రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెగ్డేవార్ దీక్షతో ఆరంభమైన పథం సేవ, క్రమశిక్షణ, భారతీయత కోసం నూటేళ్ల నిరంతర యాత్ర



**జగిత్యాల ప్రతినిధి మానేరు సురేష్, సెప్టెంబర్18, అక్షరరేఖ న్యూస్** ఆర్.ఎస్.ఎస్ అనే సంస్థ భారతదేశ చరిత్రలో ఒక శతాబ్ద కాలం పూర్తి చేసింది. 1925లో నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బలీరాం హెగ్డేవార్ ప్రథమ సార్వజనిక సభలో చేసిన ప్రసంగంతో ఈ సంస్థ జన్మించింది. ఆ ప్రసంగంలో ఆయన భారతదేశం ఒక మతపరమైన దేశం కాదు, ఒక జాతి అని స్పష్టం చేశారు. మన దేశం శక్తివంతంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి క్రమశిక్షణ, దేశభక్తి, సాంఘిక సేవా భావం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆరంభ ఉపన్యాసం తర్వాతే స్వయంసేవకుల శ్రేణి పెరిగింది. ఈ శతాబ్ద కాల ప్రస్థానంలో ఆర్.ఎస్.ఎస్ ఎన్నో సానుకూల ఫలితాలను సాధించింది. దేశమంతటా విద్యాసంస్థలు, సేవాసంఘాలు, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కార్యక్రమాలు, భూకంపం, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో లక్షలాది స్వయంసేవకులు ముందుకు వచ్చి ప్రజలకు సాయం చేశారు. 1975లో అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే యత్నంలో వారు కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం తరువాత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యత అనే విలువలను పునరుద్ధరించడంలో ఆర్.ఎస్.ఎస్ విశిష్టమైన ప్రతికూలత కూడా లేకపోలేదు. మతపరమైన విభజన ఆరోపణలు, హింసాత్మక సంఘటనల్లో కొన్నిసార్లు స్వయంసేవకులపై వేర్వేరు రాజకీయ విమర్శలు వచ్చాయి. విమర్శకులు ఆర్.ఎస్.ఎస్ ఒక మతవర్గాన్ని మాత్రమే ప్రోత్సహిస్తుందని ఆరోపించగా, ఆర్.ఎస్.ఎస్ వర్గం మాత్రం ఇది ఏ మతపార్టీ కాదని, భారతీయతను కాపాడటమే తమ ధ్యేయమని చెబుతుంది. ఆచరణలో కొన్ని సందర్భాల్లో ఈ భిన్నాభిప్రాయాలు ప్రతికూల ఫలితాలు తెచ్చినా, శతాబ్ద కాలపు మొత్తం ప్రస్థానాన్ని పరిశీలిస్తే జాతీయ ఏకత్వం పెంచడంలో ఇది ఒక ప్రధాన శక్తిగా నిలిచిందని చెప్పవచ్చు. డాక్టర్ హెగ్డేవార్ మొదటి ఉపన్యాసం లోని ఆలోచన ఇప్పటికీ ప్రతిధ్వనిస్తోంది భారతీయుడిగా గర్వించాలి, దేశం కోసం అంకితం కావాలి, సత్యం, ధైర్యం, నిబద్ధతతో జీవించాలి. ఈ విలువలు కాలగమనంలో కొన్ని విభిన్న ప్రయోగాలకు గురైనా, మూల స్ఫూర్తి మాత్రం జాతీయ చైతన్యాన్ని రగిలించేలా నిలిచింది. శతాబ్ద కాలపు ఆర్.ఎస్.ఎస్ ప్రస్థానం మనందరికీ ఒక ఆత్మపరిశీలన. ఇది మత సంస్థ కాదని, ఒక దేశభక్తి సేవా యాత్ర అని గ్రహించాలి. సానుకూలతలను స్వీకరించి, ప్రతికూలతల నుండి పాఠాలు నేర్చుకుంటూ, భారతీయతను బలపరచే మార్గంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావడం అవసరం. ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

## డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా నాగండ్ల!!

**ఏకగ్రీవ ఎన్నిక పట్ల వ్యక్తం అవుతున్న అభినందనలు**


**జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతా**

**ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తా**

**ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి**

**డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల**





**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ ):** డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్నిక అనంతరం ఆ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ...... జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతాను అని అన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తా అని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్(ప్రమాద బీమా) ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఉచిత బస్ పాస్, 75% రిజర్వేషన్ తో దేశమంతా తిరిగే విధంగా ట్రైన్ పాస్ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకి అవసరం మేర ఇంటి నిర్మాణం కొరకు 100% సబ్సిడీతో 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుతో పాటు తన కుటుంబానికి సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందించే హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే డిజెఎఫ్ డిమాండ్లన్నింటినీ జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు మెమోరాండంగా సమర్పిస్తామని అన్నారు.

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు.



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 18** 1. కూసుమంచి గ్రామంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన 2. చేగొమ్మ గ్రామంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన మరియు రూ.2.75 కోట్ల అంచనా అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన 3. కేశవాపురం గ్రామంలో రూ.20.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన 4. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండల లబ్ధిదారులు 20మందికి కల్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.

## మల్లు భట్టి విక్రమార్క కి అభినందనలు తెలిపిన గోవిందపురం గ్రామ ప్రజలు





బోనకల్ అక్షర రేఖ మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో నూతనంగా 6.3 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది కావున ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ హెల్పర్ తగరం రమేష్ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయినా అల్లీపూర్ విద్యార్థి



**రాయికల్ , సెప్టెంబర్ 18, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన 9 వ తరగతి చదువుచున్న మనోజ్ ఈ సెప్టెంబర్ నెలలో 25వ తేదీ నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనుచున్నట్లు పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పిడి క్రిష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ,పలువురు అభినందించారు.

## ఎన్టీపీసీ భవన్ భూమిలో హిందీ పఖ్వాడా సందడి

**భవ్య హిందీ కార్యశాల నిర్వహణ**

**హిందీ భాష సులభం, సౌమ్యం**

**ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత**





**అక్షరరేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ ):** ఎన్టీపీసీ రామగుండంలో హిందీ పఖ్వాడా 2025 సందర్భంగా, సెప్టెంబర్ 18న పరిపాలన భవన్ భూమి సభా గృహంలో అన్ని కార్య పాలకుల కోసం ఒక భవ్య హిందీ కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చందన్ కుమార్ సమంత ప్రధాన అతిథిగా హాజరై దీప ప్రజ్వలన చేసి ప్రారంభించి, అనంతరం రాజభాషా ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ విభాగాధిపతి శ్రీ బిజోయ్ కుమార్ సిక్దర్ మాట్లాడుతూ ఇటీవల గుజరాత్ గాంధీనగర్‌లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ, రాజభాషా విభాగం ఆధ్వర్యంలో జరిగిన 5వ వార్షిక సదస్సులో, రాజభాషా విధాన అమలులో ఎన్టీపీసీ రామగుండం విశేష ప్రదర్శన కనబరిచినందుకు సంస్థకు ప్రశంసా పత్రం లభించిందని, ఇది సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గౌరవం అందుకోవడంలో ఎన్టీపీసీ కుటుంబం మొత్తం కృషి ఉందని, అందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం శ్రీ ముకుల్ రాయ్ ఉద్యోగులు హిందీలో ప్రదీప్ సిస్టమ్ వినియోగించేందుకు ప్రోత్సహించగా, జీఎం శ్రీ మనీష్ అగర్వాల్ ఉద్యోగులు నోట్స్ రాయడం, సంభాషణల్లో హిందీ వాడకం పెంచాలని సూచించారు. ప్రధాన అతిథి శ్రీ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ "హిందీ నా మాతృభాష కాకపోయినా, హిందీలో మాట్లాడటం, రాయటం, పని చేయడం ఎలాంటి ఇబ్బంది కలిగించదు. ఎందుకంటే హిందీ భాష చాలా సులభమైనది, మృదువైనది. ఇతర భాషల పదాలను సులభంగా ఒదిగించుకొని ముందుకు సాగే ఈ భాషపై నాకు గర్వం ఉంది" అని అన్నారు. ఈ భవ్య కార్యశాలలో సుమారు 250 మంది పాల్గొన్నారు. కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ, రాజభాషా విభాగం, విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి గౌస్య బేగం పాల్గొని, హిందీ వ్యాకరణం, పదసంపద, వాక్యశుద్ధి వంటి అంశాలపై విలువైన బోధన చేశారు. ఈ కార్యక్రమం చివరలో రాజభాషా విభాగం సీనియర్ మేనేజర్ శ్రీమతి స్నేహలత గుమ్గావ్కర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చెత్త రహిత నగరం కోసం రామగుండం మున్సిపల్కార్పొరేషన్ యుద్ధం

**స్వచ్ఛతా హీ సేవలో భాగంగా విట్టల్ నగర్‌లో శుభ్రతా కార్యక్రమం**





**అక్షరరేఖ గోదావరిఖని /పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ ):** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం విట్టల్ నగర్ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న గార్బేజ్ వల్నరబుల్ పాయింట్‌ను శుభ్రం చేశారు. ఈ ప్రాంతాన్ని క్లీన్ లీనెస్ టార్గెట్ యూనిట్‌గా గుర్తించి ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించగా, వార్డు అధికారి బుద్దార్తి శైలజ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సి.ఓ ఊర్మిళ, వార్డు అసిస్టెంట్లు మురళి, రమేష్, సానిటరీ జవాన్ సుగుణాకర్, ఆర్‌పీలు, స్వశక్తి మహిళలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వివాహం చేసుకోవడం అంటే అదేదో గొప్పపని చేసినట్లు కాదు

**జగిత్యాల ,సెప్టెంబర్18, అక్షర రేఖ న్యూస్** లోపాలు లేని మనుషులంటూ ఎవ్వరు ఉండరు వివాహం అంటే ఒక అమ్మాయి అబ్బాయి మానసికంగా శారీరకంగా దగ్గరవడం తమ వ్యక్తిత్వాలను చంపుకోకుండా ఎదుటి వారి వ్యక్తిత్వన్ని గౌరవించడం అవసరాన్ని బట్టి కొద్దిగా సర్దుబాటు చేసుకోవడం అంటే రాజీ పడడం అంటే అదేదో మన స్వతంత్రం కోల్పోయినట్లు కాదు ఒకచోట ఒకరికి సరిపడే స్థలం వుంది కాకపోతే కాస్త ఎక్కువవుంది అప్పుడు మనం ఏమిచేస్తాం మనం కాస్త సర్దుకు కూర్చుని మరొకరు కూర్చోవడానికి అవకాశం ఇస్తాం అందువల్ల నీకు కాస్త కంఫర్ట్ తగ్గినా ఆ కూర్చున్న వాళ్లు నీ మీద అభిమానంగా వుండడం తో పాటు నీ చర్యను లోలోపల మెచ్చుకుంటారు సరికదా మరోసారి అవకాశం వచ్చినప్పుడు వారు అడ్జస్ట్ అయ్యి నీకు సీట్ ఆఫర్ చేసి నిన్ను సంతోషపెడతారు జీవితం అంటే కేవలం మనం ఒక్కళ్లమే జీవించడం కాదు అవసరాన్ని బట్టి ఎంతోమందితో మాట్లాడడం వారి సాకారం తీసుకోవడం అలాగే వారికి మనం సహకారం అదించడం వివాహంలో ఆనందించే వారికి ఆనందం, ఇబ్బంది పడేవారికి ఇబ్బంది ఉంటుంది ఏదిఏమైనా వివాహాలక్ష్యం ఒంటరి జీవితానికి స్వస్తి పలికి కలిసి బ్రతకడం అది కూడా కూడా ఒకరి దగ్గరున్న ప్రేమ అనురాగాలను మరొకరికి పంచుతూ ఇద్దరి కలయికలో ఏర్పడే అమృత భండాగారాన్ని కలసి ఆనందించడం ఆ అమృతభండాగారం లోంచి సృష్టి జరుగుతుంది అసలు వివాహానికి అర్థం పరమార్థం ఇదే ప్రతి ప్రాణికి అవసరం కూడా ప్రపంచం లోని సమస్త జీవరాసులు అనుసరిస్తున్న విధానం మన హిందువుల కంటే మిగతా మతాల వారికి ఈ విషయం బాగా తెలుసు అందుకే వారు కనీసం ముగ్గురు లేక నలుగురు పిల్లల్ని కంటున్నారు వంశాభివృద్ధికి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నారు మరి మనం దీనికి కారణం ఒక్కరినో లేక అనుకోకుండా ఇద్దరు పిల్లలనో కనడం వారిని గారాబం గ పెంచడం వలన వలన మొండి లేక పెంకి వారీగా తయారవడం దేనికి రాజి పడక పోవడం ఎదిగాక కుటుంబానికి పెళ్ళిచేస్తే బాగస్తుని(రాలి)కి సమస్యగా తయారవడం జరుగుతోంది అందుకే పెళ్లిళ్లు విడాకులకు



దారితీస్తున్నాయి దీనికి సాయం డబ్బు పిచ్చి డబ్బు అనేది మనిషి మంచితనాన్ని చేతకాని తనంగా జమకట్టి జీవితాలతో ఆడుకుంటోంది హిందువులు ఇప్పటికైనా కళ్లు తెరచి వివాహం చేసుకుని కనీసం ఇద్దరు పిల్లల్ని కని దేశాన్ని రక్షించమని నేటి యువతను అలాగే వయసులో వుండగానే పిల్లల వివాహం చెయ్యమని పిల్లలను కన్న తల్లితండ్రులను కోరుకుంటున్నాను బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సెల్ 9133320425

## భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టులు అసలైన వారసులు



**అక్షర రేఖ న్యూస్ యాచారం సెప్టెంబర్ 18 .9 .2025** భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగినటువంటి పోరాటాన్ని ముస్లిం రాజకీ హిందువుల పోరాటం చేసి విరోచన జరిగినట్టుగా బిజెపి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఈనాడు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలో అనాజ్పూర్ గ్రామంలో జరిగినటువంటి భారీ బహిరంగ సభకు మన ప్రియతమ నాయకులు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రాఘవులు గారు హాజరై గతంలో పోరాడి సాధించుకున్నటువంటి సీలింగ్ భూమి పేదలకు పంచి 1991 నుంచి పేదలు అనుభవిస్తున్న ప్రభుత్వానికి కనిపించటం లేదు ఇక్కడున్నటువంటి రామోజీరావు పేదల భూములు లాక్కొని రామోజీకి కట్టబెట్టడమే గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ పేదల కోసం కాకుండా కార్పొరేట్ల కోసం పెట్టుబడిదారుల కోసం భూస్వాముల కోసం పనిచేస్తుందని ప్రసంగించారు మరియు సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య గ్రామ కార్యదర్శి కామ్రేడ్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి:



**అక్షర రేఖ సెప్టెంబర్ 18, 2025-నిర్మల్:-**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలని పరామర్శించిన గంగం



**నర్మేట్ట (అక్షర రేఖ) సెప్టెంబర్:18** జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, నర్మేట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన గుంట్టిపల్లి అంజయ్య, సోదరుడు గుంట్టిపల్లి శ్రీనివాస్, తల్లీ అగమ్మ, అలాగే పండ్ల పెద్ద నర్సయ్య లు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సింహ రెడ్డి, పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్మేట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, అమ్మపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పండ్ల బాలనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బైరగోని సురేందర్, మాజీ ఉప సర్పంచ్ భైరగోని లక్ష్మయ్య, గంగం సుధాకర్ రెడ్డి, గంగం ప్రభాకర్ రెడ్డి, బైరగోని స్వామి, మేడుదుల చంద్రయ్య, చంద్రారెడ్డి, భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బైరగోని పరుశారామ్, గంగం రాజీరెడ్డి, ఇర్రి చంద్రారెడ్డి, మామిండ్ల బాలనర్స్, చెక్కిళ్ళ సిద్దయ్య, రాజు, ఉప్పలయ్య, భూమయ్య, రాజు, వెంకటనర్సయ్య, నీలం యాదగిరి, బైరు భిక్షపతి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ మోటార్స్‌లో న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...



హైదరాబాద్: మారుతి సుజుకి తన కొత్త విక్టోరిస్ కారు ను హైదరాబాద్ శేరిలింగంపల్లిలోని పావన్ మోటార్స్ షోరూమ్‌లో ఆవిష్కరించింది. హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ, ఆధునిక భద్రతా ఫీచర్లు మరియు ఫైవ్ స్టార్ భారత్ రేటింగ్ అందిస్తుంది. పవన్ మోటార్స్ షోరూమ్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రోడ్స్ అండ్ బిల్డింగ్ సినిమాటోగ్రఫీ శాఖల గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్. సురేష్ బాబు, (తెలంగాణ ఆంధ్రప్రదేశ్) ప్రతిబన్ మరియు పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుతి కారు అంటే ఒక ట్రెండ్ ఇండియా లోనే చాలా మంది ఎక్కువగా వాడే కార్ మారుతి ఇపుడు పవన్ మోటార్స్ కొత్త మారుతి విక్టోరిస్ కారును తీసుకోవచ్చారు ఈ కార్ చాలా లగ్జరీస్ గా ఉంది ఇంతా తక్కువ బడ్జెట్ లో ఇంత మంచి కారును అని సదుపాయాలతో మారుతి తీసుకరవడం చాలా సంతోషంగా ఉంది ముఖ్యమంగా మధ్య తరగతి వాళ్ళని కూడా దృష్టి లో పెట్టుకో మారుతి వాళ్ళు ఈ కార్ ను తీసుకవచ్చినందుకు వాళ్ళని అభినందింస్తున్నా. కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, "మా పవన్ మోటార్స్ షోరూమ్‌లో బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. కేవలం రూ. 11,000 చెల్లించి కొత్త మారుతి విక్టోరిస్ కారును బుక్ చేసుకోవచ్చు" అని అన్నారు. కొత్త విక్టోరిస్ 1.5 లీటర్ హైబ్రిడ్ కారు పెట్రోల్ మరియు సిఎన్జి ఆప్షన్లలో అందుబాటులో ఉంది. పెట్రోల్ మోడల్ 21.18 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుండగా, హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుంది. భద్రతలో ఇది భారత్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించింది. ఏడు సింగిల్ టోన్ మరియు మూడు డ్యూయల్ టోన్ కలర్స్‌లో లభించే ఈ కొత్త విక్టోరిస్‌లో లెవల్ 2 ఫీచర్లు, హిల్ హోల్డ్ అసిస్ట్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం, 360 డిగ్రీ హెచ్‌డీ కెమెరా, విత వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. పవన్ మోటార్స్ సీఈఓ కె. రవి రెడ్డి, షోరూమ్ సిబ్బంది మరియు కస్టమర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన రాజపేట్ తండా మాజీ సర్పంచ్ కిషన్..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 18(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా రాజపేట్ బ్రిడ్జ్ వద్ద గంగమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో, కొందరు ప్రజలు నీటి ప్రవాహాన్ని వీక్షించడానికి అక్కడికి చేరుకున్నారు తీవ్ర నీటి ప్రవాహం కారణంగా బ్రిడ్జ్ రెండు వైపులా ఉన్న రహదారులు దెబ్బతినడంతో, బ్రిడ్జ్‌పై దాదాపు 10 మంది చిక్కుకుపోయారు. ఈ విషయం గమనించిన రాజపేట్ తండాకు చెందిన దేవిసింగ్ అనే యువకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ గారి ప్రోత్సాహంతో ధైర్యంగా ముందుకు వచ్చి, తాడును ఒకవైపు చెట్టుకు కట్టి బ్రిడ్జ్‌పై చిక్కుకున్న వారి వద్దకు చేరి, దాదాపు 5 గంటల పాటు శ్రమించి వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. తన ప్రాణాలను పణంగా పెట్టి 10 మందిని రక్షించిన దేవిసింగ్ ధైర్యసాహసాన్ని గుర్తించి, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ , జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవిసింగ్‌ను, ఆయన తండ్రి శ్రీ దనూజ గారిని, రాజపేట్ తండా మాజీ సర్పంచ్ కిషన్ గారిని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అని ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఒకరికొకరు సహాయపడాలని తెలిపారు పోలీస్ ఎన్డీఆర్ ఫ్ ఎస్డీఆర్ఎఫ్ మరియు ఫైర్ డిపార్టుమెంట్ లు ఇటీవల సంభవించిన వర్షాలకు వరదలలో చిక్కుకుపోయిన 350 ప్రజల్ని కాపాడారని ఎస్పీ తెలిపారు. దేవీసింగ్ పేరును జాతీయ స్థాయిలో ధైర్య సాహసలకు అందించే పురస్కరలకు సైతం నామినేషన్ వేసే విదంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ.ఎస్ మహేందర్ గారు మరియు మెదక్ డియస్పి శ్ర. డి. ప్రసన్న కుమార్ గారు మరియు మెదక్ రూరల్ సీఐ శ్రీ. రాజా శేఖర్ రెడ్డి గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా బయ్యపు ప్రభంజన్ రెడ్డి నియామకం



**అక్షరరేఖ గోదావరిఖని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్ ):** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్ ) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా డిజెఎఫ్ అధ్యక్షులు కన్నూరి రాజు, బయ్యపు ప్రభంజన్ రెడ్డి ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని జిల్లా అధ్యక్షుడు ప్రకటించారు. ఈ సందర్భంగా బయ్యపు ప్రభంజన్ రెడ్డి మాట్లాడుతూ "నా మీద నమ్మకంతో ఈ పదవి అప్పగించిన జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి గారికి, జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి గారికి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ గారికి, అలాగే జిల్లా అధ్యక్షుడు కన్నూరి రాజు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆశయాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.

## నెట్బాల్ జిల్లా స్థాయి ఎంపిక



**జగిత్యాల జిల్లా మల్యాల మండలం సెప్టెంబర్18 అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని శ్రీ ప్రతిభ పాఠశాలలో ఈ నెల 18న జూనియర్ బాలబాలిక లకు, నెట్బాల్ జిల్లాస్థాయి జట్ల ఎంపిక పోటీలు నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు సంధ్య, ప్రధాన కార్యదర్శి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నెట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రానున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లకు సంబంధించి జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో 170 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ పోటీలను ప్రతిభ పాఠశాల ప్రిన్సిపల్ అమీర్ సార్ ప్రారంభించారు. ఈ సెలక్షన్స్ లో వివిధ మండలాలకు చెందిన పిఈటిలు కోచ్ నవీన్, శంకర్, యశ్వంత్, సుమంత్, అక్షయ్, మధు, వంశీకృష్ణ , సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## బాపు చూపు సజీవం..!!

మరణానికీ మించి మానవత్వం తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు





**అక్షర రేఖ మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ 18(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన వృద్ధ రైతు పెంద్రు బుచ్చిరెడ్డి (77) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. అయితే ఆయన చూపు మాత్రం సజీవంగా నిలిచింది. తండ్రి మరణంతో విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. తండ్రి చూపు మరొకరి జీవితాల్లో వెలుగులు నింపాలని పెద్ద కుమారుడు మహిపాల్ రెడ్డి ముందడుగు వేశారు. కుటుంబ సభ్యుల సమ్మతితో బుచ్చిరెడ్డి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించారు. ఈ కార్నియాలను హైదరాబాద్‌కు తరలించి ఇద్దరికి చూపునిచ్చే అవకాశం కల్పించారు. మృతుని నేత్రాలను సేకరించడంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్, సదాశయ ఫౌండేషన్ జాతీయ సలహాదారులు నూక రమేష్ సహకరించారు. నేత్రదాతకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు తదితరులు బుచ్చిరెడ్డి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకమని అభినందించారు.

## పవన్ మోటార్స్‌లో న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...



**హైదరాబాద్:** మారుతి సుజుకి తన కొత్త విక్టోరిస్ కారు ను హైదరాబాద్ శేరిలింగంపల్లిలోని పావన్ మోటార్స్ షోరూమ్‌లో ఆవిష్కరించింది. హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ, ఆధునిక భద్రతా ఫీచర్లు మరియు ఫైవ్ స్టార్ భారత్ రేటింగ్ అందిస్తుంది. పవన్ మోటార్స్ షోరూమ్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రోడ్స్ అండ్ బిల్డింగ్ సినిమాటోగ్రఫీ శాఖల గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సౌత్ ఈస్ట్ జోన్ ఆర్. సురేష్ బాబు, (తెలంగాణ ఆంధ్రప్రదేశ్) ప్రతిబన్ మరియు పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుతి కారు అంటే ఒక ట్రెండ్ ఇండియా లోనే చాలా మంది ఎక్కువగా వాడే కార్ మారుతి ఇపుడు పవన్ మోటార్స్ కొత్త మారుతి విక్టోరిస్ కారును తీసుకోవచ్చారు ఈ కార్ చాలా లగ్జరీస్ గా ఉంది ఇంతా తక్కువ బడ్జెట్ లో ఇంత మంచి కారును అని సదుపాయాలతో మారుతి తీసుకరవడం చాలా సంతోషంగా ఉంది ముఖ్యమంగా మధ్య తరగతి వాళ్ళని కూడా దృష్టి లో పెట్టుకో మారుతి వాళ్ళు ఈ కార్ ను తీసుకవచ్చినందుకు వాళ్ళని అభినందింస్తున్నా. కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, "మా పవన్ మోటార్స్ షోరూమ్‌లో బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. కేవలం రూ. 11,000 చెల్లించి కొత్త మారుతి విక్టోరిస్ కారును బుక్ చేసుకోవచ్చు" అని అన్నారు. కొత్త విక్టోరిస్ 1.5 లీటర్ హైబ్రిడ్ కారు పెట్రోల్ మరియు సిఎన్జి ఆప్షన్లలో అందుబాటులో ఉంది. పెట్రోల్ మోడల్ 21.18 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుండగా, హైబ్రిడ్ మోడల్ 28.65 కి.మీ.పి.ఎల్ మైలేజీ ఇస్తుంది. భద్రతలో ఇది భారత్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించింది. ఏడు సింగిల్ టోన్ మరియు మూడు డ్యూయల్ టోన్ కలర్స్‌లో లభించే ఈ కొత్త విక్టోరిస్‌లో లెవల్ 2 ఫీచర్లు, హిల్ హోల్డ్ అసిస్ట్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం, 360 డిగ్రీ హెచ్‌డీ కెమెరా, విత్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. పవన్ మోటార్స్ సీఈఓ కె. రవి రెడ్డి, షోరూమ్ సిబ్బంది మరియు కస్టమర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత్‌కు గుడ్‌న్యూస్.. టారిఫ్‌పై డొనాల్డ్ ట్రంప్ యూటర్న్?!

న్యూఢిల్లీ

భారత్‌పై 50శాతం టారిఫ్ విధింపు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. నవంబర్ 30 తర్వాత భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై అందుబాటులోకి రానున్న 50శాతం టారిఫ్‌లో 25 శాతం పెనాల్టీ టారిఫ్‌ను రద్దు చేయనున్నట్లు సమాచారం రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుందని.. ఫలితంగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతోందంటూ భారత్‌పై ట్రంప్ టారిఫ్‌తో పాటు పెనాల్టీ టారిఫ్ 25శాతం విధించారు. ఆ పెనాల్టీ టారిఫ్ విషయంలో భారత్–అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఆ చర్చలు సఫలమై.. పెనాల్టీ టారిఫ్‌ను తొలగించే అవకాశం ఉందంటూ కేంద్ర చీఫ్ ఎకనమిక్స్ అడ్వైజర్ (సీఈఏ)వీ అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం కోల్‌కతా మర్చంట్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎంసీసీఐ)సమావేశంలో వీ. అనంత నాగేశ్వరన్ మాట్లాడారు. మనదేశం నుంచి ఎగుమతయ్యే పలు ఉత్పత్తులపై 25శాతం ప్రతీకార సుంకం చెల్లించడంతో పాటు పెనాల్టీ కింద మరో 25శాతం.. మొత్తంగా 50శాతం టారిఫ్ చెల్లించేందుకు సిద్ధపడ్డాం. కానీ ఇకపై మనకు ఆ అవసరం ఉండదనీ నేను భావిస్తున్నాను. 25 శాతం పెనాల్టీ సుంకానికి భౌగోళిక రాజకీయ పరిస్థితులు కారణం. కానీ గత రెండు వారాలలో జరిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే నవంబర్ 30 తర్వాత 25శాతం జరిమానా సుంకం ఉండదని నేను నమ్ముతున్నాను. రాబోయే




రెండు నెలల్లో ప్రతీకార సుంకంతో పాటు జరిమానా పరస్పర సుంకాలపై పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ వ్యాఖ్యలతో భారత్‌పై టారిఫ్‌ల విషయంలో ట్రంప్ యూటర్న్ తీసుకునే అవకాశం ఉందంటూ ఆర్థిక నిపుణుల అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 1977లో రూపొందించిన ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్ యాక్ట్ (ఐఈఈపీఏ) చట్టాన్ని ప్రస్తావిస్తూ, విదేశీ అత్యవసర పరిస్థితుల సమయంలో ఆర్థిక నియంత్రణలు, శిక్షలు విధించేందుకు ఈ చట్టాన్ని ఉపయోగించారు. ఈ చట్టం ఆధారంగా మనదేశంపై మొదట 25శాతం టారిఫ్‌లు విధించగా, ఇప్పుడు వాటిని 50శాతానికి పెంచారు.

**భారత్, మోదీతో మంచి స్నేహం ఉంది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తున్న ట్రంప్ తాజాగా మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బ్రిటన్ పర్యటనలో ఉన్న ఆయన.. భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. మోదీతోనూ మంచి స్నేహం ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ద్వైపాక్షిక సమావేశం అనంతరం మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రధాని మోదీ నాకు సన్నిహితుడు. ఇటీవలే ఆయనతో మాట్లాడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశా. మా ఇద్దరి మధ్య చాలా మంచి స్నేహం ఉంది. ఆయన కూడా ఓ అందమైన ప్రకటన చేశారు. అయినప్పటికీ వాళ్లపై ఆంక్షలు విధించా. చైనా ఇప్పుడు భారీ స్థాయిలో అమెరికాకు సుంకాలు చెల్లిస్తోంది. మరిన్ని వేయడానికి సిద్ధంగా ఉన్నా. చమురు కొనుగోలు ఆపివేస్తేనే రష్యా దిగివస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

**బ్రిటన్ రాజు అతిథిగా ట్రంప్**

**ఆ స్థావరాన్ని స్వాధీనం చేసుకుంటాం..**

అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. చైనా అణ్వాయుధ ఉత్పత్తి కేంద్రాల నుంచి కేవలం గంట వ్యవధిలో వెళ్లవచ్చని అన్నారు. మునుపటి అధ్యక్షుడు జో బైడెన్ ఎటువంటి ప్రయోజనం లేకుండా ఆ వైమానిక స్థావరాన్ని విడిచిపెట్టారని ఆరోపించారు. చైనా భవిష్యత్తులో ఈ వైమానిక స్థావరంలో తిష్ట వేసే అవకాశం ఉందని అమెరికా అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. అంతేకాదు.. అక్రమంగా తొలగించిన ఓటర్ల జాబితాలోని వ్యక్తులను మీడియా ముందుంచారు రాహుల్ గాంధీ. ఇదే అంశంపై గురువారం మీడియాతో మాట్లాడిన రాహుల్.. ఇది కేవలం ఓట్ల జాబితా సమస్య కాదని, లక్షలాది మంది ఓటర్ల హక్కులపై జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో తేడాలు, అక్రమాలు సరిచేయాల్సిన సమయం వచ్చిందని, ఈ చీకటి రాజకీయం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

**కర్ణాటకలో ఓట్ల తొలగింపు..**

కర్ణాటకలోని ఆలంద్ నియోజకవర్గంలో 6,000 ఓట్లను నకిలీ లాగిన్‌ల ద్వారా తొలగించారు. ఈ ప్రక్రియలో సాఫ్ట్‌వేర్‌ను దుండగులు హైజాక్ చేశారు. నకిలీ అప్లికేషన్‌లు, తప్పుడు ఫోన్ నంబర్లు ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అప్పీల్ చేశారని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశం ఉన్న బూత్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఓట్ల తొలగింపు జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ చర్యలు తమ పార్టీని బలహీనపరచడానికి జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అలాంటి ప్రజాస్వామ్య విధ్వంసకులను రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**ఓట్ల మోసంపై రాహుల్ గాంధీ ఆధారాలు..**

రాహుల్ గాంధీ కర్ణాటకలో ఓట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ కొన్ని ఆధారాలు చూపించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్‌లలో ఈ మోసం జరిగిందని, గోదాబాయ్ పేరుతో ఫేక్ లాగిన్ ఉపయోగించి 12 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని ఆయన తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం ఆటోమేటెడ్




ప్రోగ్రామ్ ఉపయోగించారని, ప్రతి బూత్‌లో మొదటి ఓటరును దరఖాస్తుదారుగా చూపేలా చేశారని వెల్లడించారు. ఎక్కువ ఓట్లు తొలగించిన టాప్ 10 బూత్‌లన్నీ కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రాంతాల్లో ఉన్న చోటనే జరిగాయని రాహుల్ తెలిపారు.

ఫిర్యాదు చేసినా..

మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఓటర్లను లిస్ట్ నుంచి తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ తొలగింపులు వ్యక్తుల ద్వారా కాకుండా, ఓ సాఫ్ట్‌వేర్ ద్వారా కేంద్రీకృతంగా జరిగిందన్నారు. ప్రతి బూత్‌లో మొదటి పేరును ఆ ఆటోమేటెడ్ ప్రోగ్రాం తీసుకుని తొలగించేలా రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో రాష్ట్రానికి చెందిన వారు కాకుండా ఇతర ప్రాంతాల ఫోన్లు ఉపయోగించి %ఫ్రూ%లతో అప్లికేషన్లు దాఖలు చేసినట్లు ఆయన ఆరోపించారు. వీటి గురించి కర్ణాటకలో సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఈసీకి తెలిపినా పట్టించుకోలేదన్నారు.

**విడుదల చేయాలి**

ఈ మొత్తం వ్యవహారం చిన్న స్థాయిలో కాకుండా, పెద్ద ఎత్తున జరిగిందని గాంధీ పేర్కొన్నారు. ఈ తొలగింపులపై ఎన్నికల సంఘం స్పందించకపోతే, అది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే వారిని కాపాడుతున్నట్టు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఒక వారంలోపు తీసివేసిన ఓటర్ల వివరాలు, వాటికి ఉపయోగించిన ఫోన్లు, %ఫ్రూ%ల సమాచారం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే, ఇది మరోసారి ఓట్ల చోరీకి నిదర్శనమవుతుందని రాహుల్ గాంధీ అన్నారు.

# రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

న్యూఢిల్లీ: ఓట్ల చోరీ పేరిట కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన సంచలన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల స్పందించింది. ఆన్‌లైన్‌లో ఓట్లు ఎవరూ తొలగించలేరని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అదే సమయంలో మరోవైపు.. బీజేపీ సైతం ఆయన చేసిన ఆరోపణలపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు అని ఈసీ స్పష్టం చేసింది. అదే సమయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపు ప్రయత్నాలను మాత్రం అంగీకరించింది. "ఆ సమయంలో కర్ణాటకలోని ఆలంద్ శాసనసభ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించేందుకు కొన్ని విఫలయత్నాలు జరిగాయి. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఎన్నికల సంఘం స్వయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరిపింది" అని పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ చేసిన ఓట్ల దొంగతనం.. నకిలీ ఓట్ల చేర్పు ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఆయన బాంబు పేలలేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్‌ను బంగ్లాదేశ్, నేపాల్ లాంటి పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు అని మండిపడ్డారు. "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ



నిష్పక్షపాతంగా పనిచేస్తోంది. కానీ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ.. ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ సుమారు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ వైరాగ్యంతోనే ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఠాకూర్ విమర్శించారు. హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానన్న రాహుల్.. చివరికి పటాకులతోనే సరిపెట్టారు. ఆరోప ణలే ఆయన రాజకీయ ఆభరణంగా మారాయి. కోర్టు లు క్షమాప ణలు కోరడం, మందలించడం ఆయనకు అలవాటై పోయింది అని అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు.

# నో ఆల్కహాల్ ప్లీజ్!

**నాన్%-%ఆల్కహాల్ వైపు సోషల్ డ్రింకింగ్ కల్చర్**
**మాక్‌టెయిల్స్‌కు మిలీనియల్స్, జెన్-జీ చీర్స్**
**మారుతున్న పట్టణ యువత ఆలోచనా ధోరణి**



అసలే యూత్.. ఆపై ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత. ఇంకేముంది భారతీయ మిలీనియల్స్ (29%–%44 సంవత్సరాల వయసు), జెన్%–%జీ తరం (13%–%28 ఏళ్లు) ఆల్కహాల్ లేని లేదా తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఈ ధోరణి ముఖ్యంగా మెట్రో నగరాల్లో బాగా కనిపిస్తోంది. సరదాగా గడిపేందుకు ఆల్కహాల్ మాత్రమే పరిష్కారం కాదన్నది యువతరం మాట. సోషల్ డ్రింకింగ్ కల్చర్ భారత్‌లో క్రమంగా మారుతోంది. నీల్సన్‌ఐక్యూ తాజా అధ్యయనం ప్రకారం.. సర్వేలో పాలుపంచుకున్న భారతీయ వినియోగదారుల్లో 24% మంది ఆల్కహాల్ రహిత లేదా తక్కువ ఆల్కహాల్ ప్రత్యామ్నాయాలను ఆస్వాదిస్తున్నారు. ఈ విషయంలో ప్రపంచ సగటు 17% ఉంది. ఆల్కహాల్ రహిత లేదా తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాలను తీసుకుంటున్నవారిలో సగానికి పైగా జెన్%–%జీ, మిలీనియల్స్ ఉన్నారు. ఫిలిప్పీన్స తర్వాత ఆసియా%–%పసిఫిక్ ప్రాంతంలో ఇలాంటి మాక్‌టెయిల్స్‌కు (ఆల్కహాల్ రహిత పానీయాలు) భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. మనదేశంలో ఉత్తరాదిలో దాదాపు 54% మంది, తూర్పు భారతంలో 50%, పశ్చిమాన 43%, దక్షిణాన 37% మంది ఆల్కహాల్ పానీయాలను ఇష్టపడుతున్నారని నివేదిక తెలిపింది.

**ట్రెండ్‌గా మారుతోంది**

సాంస్కృతిక, సామాజిక వైఖరుల్లో వస్తున్న మార్పులు దేశంలో మద్యపాన రహిత జీవనశైలికి మార్గం సుగమం చేస్తు న్నాయి. మద్యపానానికి దూరంగా ఉండటం అనేది గతంలో మతపరమైన లేదా ఆరోగ్య కారణాలతో ముడిపడి ఉండేది. ప్రస్తుతం ట్రెండ్‌గా మారుతోంది. ఏం తీసుకుంటు న్నాం, వాటి ప్రభావం ఏమిటో తెలుసుకుని మరీ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మిలీనియల్స్, నిపుణులు, పట్టణ వినియోగదారుల నుంచి ఆల్కహాల్ రహిత పానీయాలకు డిమాండ్ పెరుగుతోంది. సంప్రదాయ బీర్ అనుభవాన్ని రాజీ పడకుండా మెట్రోలలో ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీలు కూడా నూతన ఆవిష్కరణలు చేస్తున్నాయి.

**జీబ్రా స్ట్రిప్పింగ్ ట్రెండ్**


జెన్–జీ అంటేనే సరికొత్త కోరికలు, ఆవి ష్కరణలకు పెట్టింది పేరు. వారు ఇటీవలి కాలంలో జీబ్రా స్ట్రిప్పింగ్ ట్రెండ్‌ను ఎక్కువ గా అనుసరిస్తున్నారు. అంటే ప్రతి ఆల్కహా లిక్ డ్రింక్ తర్వాత ఆల్కహాల్ రహిత పానీ యాలను తీసుకుంటున్నారు. యూత్ ఎక్కు వగా కాక్‌టెయిల్స్, ప్రీమియం డ్రింక్స్ తాగు తున్నారు. విలువ పరంగా చూస్తే వీటి విలు వ ఎక్కువే కావడం గమనార్హం. అందుకే, కొన్ని కంపెనీలు ఆల్కహాల్ లేని పానీయా ల్లో పెట్టుబడులు కూడా పెడుతున్నాయి.

**ఆల్కహాల్ రహితంవైపు..**

నీల్సన్‌ఐక్యూ అధ్యయనం ప్రకారం భారతదేశంలో 53% మంది పూర్తిగా తాగనివారు లేదా చాలా తక్కువ తాగేవారు.. చట్టబద్ధంగా తాగే వయస్సు కలిగి ఉన్నారు. అంటే.. వీళ్లంతా 18–34 ఏళ్ల లోపు వారన్నమాట. ఇక, ఈ కేటగిరీలో ఉన్న 35–54 ఏళ్లవారు 35 శాతం కాగా, 55 ఏళ్లకుపైబడిన వారు 13 శాతం. ఆల్కహాల్ రహిత పానీయాల వైపు యువత ఆకర్షితులవుతుండటంతో ఈ మార్కెట్ దేశంలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ప్రధానంగా ఈ ట్రెండ్ మెట్రోల్లో ఎక్కువగా కనిపిస్తోంది. నాన్ ఆల్కహాలిక్ స్పిరిట్స్ లభ్యత గతంలో చాలా పరిమితంగా ఉండేది. ప్రస్తుతం ఇవి విరివిగా లభిస్తుండడం సైతం డిమాండ్‌కు ఆజ్యం పోస్తోంది. పైగా క్విక్ కామర్స్ కంపెనీలు వీటిని నేరుగా కస్టమర్లకు 10 నిమిషాల్లో డెలివరీ చేస్తున్నాయి. హైదరాబాద్, గోవా, బెంగళూరు, పుణే, ముంబై, ఢిల్లీ%–%ఎన్సీఆర్‌లోని బార్లు సరికొత్త మాక్‌టెయిల్స్‌ను తమ కస్టమర్లకు అందిస్తున్నాయి. కోలా పానీయాలు, తాజా లైమ్ సోడా, మొహిటో వంటి ఆల్కహాల్ రహిత పానీ యాలు మెనూలో వెనుక భాగంలో ఉండే రోజులు పోయాయన్నది మార్కెట్ వర్గాల మాట.

## విపక్షాలకు అవకాశమిస్తే..
## చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

ఇంటర్నెట్ డెస్క్: ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం



చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా" అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ–శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్మాత్మకంగా మారిపో యింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిం దేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుం టోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం




చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.

అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటిం చకపో యినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారం టున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది

## ఉక్కపోత.. కుండపోత

-మొదటిపేజీ తరువాయి

వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సాయంత్రం వేళ విద్యాసంస్థలు వదలడంతో విద్యార్థులు, డ్యూటీలు ముగించుకొని ఇంటి దారి పట్టిన ఉద్యోగులు ట్రాఫిక్‌లో గంటల కొద్దీ నరక యాతన పడ్డారు. వరద ఉధృతికి రోడ్లపై అడుగు పెడితే కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిలిపిన ఆటోలు, ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకొని పోయాయి. జీహెచ్‌ఎంసీ, జలమండలి, పోలీసు, హైడ్రా బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

**నాలుగు దిక్కులా చక్ర బంధం**

భారీ వర్షానికి హైదరాబాద్ నలుదిక్కులా చక్రబంధంగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. నాంపల్లి నుంచి మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి మియాపూర్, సచివాలయం నుంచి ట్యాంక్‌బండ్, బేగంపేట నుంచి సికింద్రాబాద్, మెహిదీపట్నం నుంచి రాయదుర్గం, చాంద్రాయణ గుట్ట నుంచి మలక్‌పేట, ఎల్‌బీనగర్ నుంచి ఉప్పల్ తదితర మార్గాల్లో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయింది. గంటల కొద్దీ వాహనదారులు నరకయాతన పడ్డారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం**

మూడు రోజుల్లో పడాల్సిన వర్షం 30 నిమిషాల్లోనే కుంభవృష్టిగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావద్దని చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్న ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

## కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

సామాజిక మార్పునకు ఆయుధం కావాలని అభిప్రాయపడ్డారు. నగరాన్ని ప్రపంచ డిజైన్ క్యాపిటల్‌గా మార్చడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఏదైనా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే విజయవంతం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సులభంగా ఉపయోగించుకునేలా ప్రాంతీయ భాషల్లోనూ యాప్‌లను రూపొందించాలని సూచించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నగరాన్ని గ్లోబల్ డిజైన్ హబ్‌గా మార్చాలనే సంకల్పంతో త్వరలోనే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డిజైన్'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ లాంటి సంస్థల ద్వారా తెలంగాణను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ ఇన్నోవేషన్ హబ్'లో డిజైనింగ్‌కు పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. యూజర్ ఫ్రెండ్లీగా ఉన్నప్పుడే యాప్ లేదా వెబ్‌సైట్ మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఏఐ లాంటి సాంకేతికతలతో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా చూడాలని సూచించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే అంకుర సంస్థలను సర్కారు ప్రోత్సహిస్తుందని తెలిపారు. యూఎంవో డిజైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కళాధర్ బాపు, సదస్సు కో ఛైర్ రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి 404 కేసుల విచారణా?

-మొదటిపేజీ తరువాయి

వీటిలో వాదనలు సమర్పించేందుకు రావాలంటూ శ్యామ్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇన్ని కేసుల విచారణ ఒకే రోజు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ అతను హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కమిషన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 17 వేల కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించేందుకు కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ఎక్కువ అప్పీళ్లు వేసిన పిటిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఒకేసారి ఇన్ని కేసుల్లో పిటిషనర్ ఎలా వాదనలు వినిపిస్తారని ప్రశ్నించారు. నోటీసులను కొట్టివేస్తూ.. పూర్తి వివరాలతో మరోసారి జారీ చేయాలని కమిషన్‌ను ఆదేశించారు.

## కవితతో భేటీ నేరమేనా

హైదరాబాద్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్..తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు.త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్‌ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్ చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.

# తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా

హైదరాబాద్ : ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు. మొదట్లో ఆయన బిజెపిలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కూడా ఇమడ లేకపోయారు. బిజెపిలో చేరే ముందు ఆయన మీద కేసులు ఉండేవి. బిజెపిలో చేరిన తర్వాత బయటికి రాగలిగారు. అలాగని బిజెపిలో కూడా ఆయన స్థిరంగా ఉండలేకపో యారు. కొంతకాలానికే మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఇలా రెండు ప్రధాన పార్టీల నుంచి త్వరగా నే బయటికి వచ్చిన ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం ఒక రకంగా సంచలనమే అయినప్పటికీ.. దానిని ఎంతవరకు నిలుపుకుంటారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.



## మెదక్ మండల ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన, కోశాధికారి ల ప్రమాణ స్వీకరోత్సవం...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబరు 18(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణంలో గురువారం రోజున స్థానిక టి. యన్. జీ. వో భవన్ లో మెదక్ మండల ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-2028 నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ల ప్రమాణ స్వీకరోత్సవం జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్, ప్రధాన కోశాధికారి, బండ చంద్రశేఖర్, ఎన్నికల కమిటీ సభ్యుల ద్వారా ఘనంగా నిర్వహించారు.మొదటగా ఫోటో కెమెరా సృష్టి కర్త లూయిస్ డాగుర్రే చిత్రాపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ మండల అధ్యక్షులు పి.సురేందర్ మాట్లాడుతూ ప్రస్తుత నూతన టెక్నాలజీ తో పోటీ పడుతూ ఎప్పటికప్పుడు ఫోటో ఎక్స్పో లను, వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి ఫోటో గ్రాఫర్స్ ను చైతన్య పరుస్తూమని తెలిపారు. రాష్ట్ర కమిటీ ప్రవేశపెట్టిన కుటుంభ భరోసా పథకంలో ప్రతి ఒక్క ఫోటో గ్రాఫర్ చేరాలని ఏదైనా ప్రమాదం జరుగుతే ఈ పథకం ద్వారా భాధిత కుటుంబానికి తగు సహాయ సహకారాలు అందుతాయాని తెలిపారు. మండలం లోని ప్రతి ఫోటో గ్రాఫర్స్ యొక్క సమస్యలను వెనువెంటే ను పరిష్కరించుటకు ఎల్లప్పుడు తన వంతు కృషి చేయడం జరుగుతుంది అని మనం అంటే సంఘం సంఘం అంటే మనం అని అన్నారు. హైదరాబాద్ లో రేపటి నుండి మూడు రోజుల పాటు జరిగే ఫోటో ఎక్స్పో ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, ఎన్నికల కమిటీ సభ్యులు నవ్య రామకృష్ణ, బాలాజీ ఫోటో స్టూడియో రామకృష్ణ,మండల ఫోటో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేటలో షూ షాప్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. లక్షల్లో నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీశ్రీ ఫుట్‌వేర్ దుకాణంలో గురువారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. స్వాగత్ గ్రాండ్ బిల్డింగ్ సెల్లర్‌లో ఉన్న ఈ షాప్‌లో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. సుమారు రూ.25 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.ఉదయం 4:30 గంటల సమయంలో దుకాణం నుంచి మంటలు, పొగలు కనిపించడం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికు సమాచారం అందుకున్న వెంటనే మీర్ పేట పోలీస్, ఫైర్‌సర్వీస్ సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయని షాపు యజమాని శ్రీనివాస్ చెప్పారు. అగ్నిమాపక అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ…"దుకాణంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు అదుపు చేయడంలో ఆలస్యమైంది. దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదు" అని తెలిపారు.

## కలెక్టర్ పై ఎంపీ ఆగ్రహం

**అదిలాబాద్ :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీహర్షపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్‌లు చేసిన రిప్లై ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభోత్సవం వేళ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు. దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలోనే ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎంపీ ప్రశ్నించారు. రామగుండం ఎయిర్ పోర్ట్,ఇూఎ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హోదాలోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కోసం ఎన్నికైన తాను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు.

## రిసెప్షన్ ఖర్చుతో రైతులకు ఉచిత యూరియా

**హైదరాబాద్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహం ఈ మధ్య జరిగింది. వివాహాన్ని సింపుల్‌గా చేసుకున్న ఎమ్మెల్యే పెళ్లి విందును మాత్రం గ్రాండ్‌గా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ తన నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన వైరల్‌గా మారారు. ఎమ్మెల్యే కుమారుడి విందుకు అయ్యే ఖర్చును రైతులకు అందజేస్తే ఎలా ఉంటుందని ఆలోచించారు. ప్రస్తుతం ప్రతి ప్రాంతంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగని ఆయనే యూరియా కొని రైతులకు ఇస్తే రాజకీయంగా విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

## నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుంది

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 18(అక్షర రేఖా న్యూస్):** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పాపన్నపేట మండల కేంద్రంలోని పిహెచ్సి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి, వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు.మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగిసిన ఇంకా ప్రభుత్వ వాహనమేనా

పాలకవర్గం పదవి గడువు ముగిసి 8 నెలలు కావస్తున్న ప్రభుత్వ వాహన స్టిక్కర్ను తొలగించని వైనం

అడిగేవారు లేకపోవడమేనా ఇందుకు కారణం




**జమ్మికుంట, సెప్టెంబర్ 18, అక్షర రేఖ :** రాష్ట్రంలో మున్సిపాలిటీల పదవీకాలం గత జనవరి 24 తేదీతో ముగిసినప్పటికీ... కొంతమంది పదవిలో ఉన్నప్పుడు అధికార దాహాన్ని అనుభవించిన వారు.. ఇప్పటికీ కూడా పదవి కాలం ముగిసి 8 నెలల కావస్తున్న తాము ఇంకా పదవిలోనే కొనసాగుతున్నామనేఅటువంటి విధంగా ప్రవర్తించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మున్సిపాలిటీలలో పాలకవర్గం ముగిసి 8 నెలలు అయినప్పటికీ.. సదరు మున్సిపల్ చైర్మన్ నేటికీ తను వాడే వాహనానికి ప్రభుత్వ వాహనమనే స్టిక్కర్ను వేసుకొని తిరుగుతుండడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పదవి కాలం ముగిసి 8 నెలలు కావస్తున్నప్పటికీ.. సదరు తను ఉపయోగించే వాహనానికి నేటికీ కూడా ప్రభుత్వ వాహనమని ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పదవిలో ఐదు ఏళ్లుగా పదవిలో కొనసాగినప్పుడు. మున్సిపాలిటీకి ప్రథమ పౌరుడిగా ఉన్నప్పుడు. ప్రభుత్వ ధర్పాన్ని ప్రదర్శించడం ఆనవాయితీ. కానీ ఆ పదవి కాలం ముగిసినప్పటికీ సైతం ఆ దర్పాన్ని వీడక ఇంకా పదవిలోనే ఉన్నాననే భ్రమలో ఉంటూ అదే వాహనంపై తిరుగుతుండడం పట్ల పట్టణంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పదవి కాలం ముగిసిన తర్వాత సాధారణ మాజీగా మిగిలిపోతారు. కానీ తను ఉపయోగించే వాహనానికి నేటికీ ప్రభుత్వ వాహనం అంటూ నంబర్ ప్లేట్ పైన ఉండడం చూస్తుంటే.. ఆ ప్రజాప్రతినిధికి




ఎంతటి అధికార దాహం ఉందో అర్థం చేసుకోవచ్చు. పోనీ ప్రభుత్వంలో ఉన్నారా అంటే... అలా కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ... ఆ ప్రజాప్రతినిధి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. ఇంకా అదే విధంగా చేలామని అవుతున్న తీరు పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరీ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఇట్టి విషయంపై ప్రశ్నించకపోవడం చూస్తుంటే.. వారి లోపాయికార ఒప్పందం ఏంటో అర్థం కాని పరిస్థితి. మాజీ ప్రజాప్రతినిధి అని తెలిసినప్పటికీ... సంబంధిత అధికారులు సైతం దానిపై అభ్యంతరాలు తెలుపకుండా ఉంటున్న తీరు చూస్తుంటే.. అధికారులు ఏ మేరకు వారి విధుల పట్ల అంకితభావం ప్రదర్శిస్తున్నారో ఇట్టే అర్థం అవుతుంది. సామాన్య వ్యక్తీ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడుపుతేనే సవా లక్ష తీరుగా ప్రశ్నించే అధికారులకు సదరు మాజీ ప్రజా ప్రతినిధి ప్రభుత్వ వాహనమంటూ తిరుగుతున్నప్పటికీ.. దానిపై అభ్యంతరం తెలుపకపోవడం ఏంటని పలువురు మేధావి వర్గాలు సైతం తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఐదేండ్ల పాటు పట్టణ ప్రజలకు ఆదర్శంగా ఉంటూ... అధికారాన్ని చలాయించిన ప్రజాప్రతినిధి సదరు మున్సిపల్ చైర్మన్... ఆ కోవలోనే ఉండకుండా.. 8 నెలలుగా తన అధికారాన్ని ఇంకా చెలాయిస్తున్న అనే భ్రమలో ఉంటూ.. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన ఆ దర్పాన్ని ఆ విధంగా చూపిస్తుండడం పట్ల సామాన్య ప్రజలు సైతం ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇప్పటికైనా సదరు వాహనానికి ఉన్న ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మన మాజీ ప్రజాప్రతినిధి పలువురికి ఆదర్శంగా ఉండేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తుంది.ల

## జీడీకే 11 ఇంక్లైన్ గనిలో స్వచ్ఛత పక్వాడ సందడి




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి సెప్టెంబర్ 18(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సింగరేణి గని ఏజెంట్ చిల్క శ్రీనివాస్ ఆదేశాల మేరకు జీడీకే 11 ఇంక్లైన్ గనిలో గురువారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గని పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా, పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని అధికారులు ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా సేఫ్టీ ఆఫీసర్ మల్లేష్, స్ట్రాటజిక్ కంట్రోల్ ఆఫీసర్ వసీం అక్రమ్ , సంక్షేమ అధికారి జి . రవీందర్ పాల్గొని కార్మికులను ఉత్సాహపరిచారు. ఇతర అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు కూడా చురుకుగా పాల్గొని "శుభ్రమైన గని ఆరోగ్యవంతమైన జీవనం" అనే సందేశాన్ని వెలువరించారు.

## విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 18(అక్షర రేఖా న్యూస్):** గురువారం మెదక్ మండలంలోని మంబోజి పల్లి లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న పరిసరాలను, వంటశాలను, వాటర్ సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అనేక రకాల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగారు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్లు భట్టి విక్రమార్క కి అభినందనలు తెలిపిన గోవిందపురం గ్రామ ప్రజలు





బోనకల్ అక్షర రేఖ మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో నూతనంగా 6.3 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది కావున ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి చొరవతో జిల్లాలు నియోజవర్గాలు పల్లె గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ హెల్పర్ తగరం రమేష్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి. ..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 18(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణంలోని 8 వ వార్డ్ చెందిన ఫార్వీన ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి గారికి తెలిపారు. గురువారం కంఠరెడ్డి.తిరుపతి రెడ్డి నాయకులతో కలిసి ఫార్వీన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వెంటనే రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా 27 వార్డులోని ఎండీ. మహబూబ్ ఇటీవల పోచారం డాంలో ప్రమాదవశాస్తు చనిపోవడం జరిగింది,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని తెలిపారు.వారికీ రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మాయ.మల్లేశం, కసాపురం. కేశమ్మ మధు, మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందె. కొండల్ రెడ్డి, నాయకులు సతీష్ రావు, ముజిజ్,గౌస్ ఖురేషి, అమీర్, గంజి. నవీన్, చందు,రవి తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com